# CHEYUTHA PROGRAMES




ఈనాడు
epaper.eenadu.net

# కేబీఎన్ విద్యార్థినికి ఆర్థిక సాయం

చిట్టినగర్, న్యూస్‌టుడే : మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం అందించినట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ వి.నారాయణరావు తెలిపారు. తమ కళాశాల నుంచి తొలి విద్యార్థినిగా పావని శ్వేత అమలాపురంలోని కిమ్స్ మెడికల్ కళాశాలలో సీటు సాధించిందన్నారు. అడ్మిషన్ ఫీజు నిమిత్తం కళాశాల యాజమాన్యం రూ.1,32,500 మంజూరు చేసిందన్నారు. కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థినికి ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టి.భాగ్యకుమార్, కమిటీ సభ్యుడు హరగోపాల్, అధ్యాపకులు మోహన్‌బాబు, శ్రీహరి, విద్యార్థిని తల్లి పాల్గొన్నారు.



పావని శ్వేతకు ఆర్థిక సాయం అందిస్తున్న తూనికుంట్ల శ్రీనివాస్, ప్రిన్సిపల్ నారాయణరావు, భాగ్యకుమార్

Date : 25/09/2023 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo : 06



# కేబీఎన్ చేయూత ద్వారా ఆర్థిక సాయం

వన్‌టౌన్, మార్చి 30 (ప్రభన్యూస్) : కాకరపర్తి భావనారాయణ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని కుటుంబానికి ఆరు సంవత్సరాలు చిన్నారి ఆపరేషన్ నిమిత్తం అందించిన రూ.54,600లను ఆ కళాశాల యజమాన్యం బుధవారం అందించారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని కుటుంబానికి చెందిన ఆరు సంవత్సరాల చిన్నారి అయూషిబిసోల్ గుండెలో రంధ్రంతో బాధపడుతుంది. దాంతో ఇటీవల ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో



ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాస్

చేర్పగా బెంగుళూరులో ఆపరేషన్‌చేయాలని సూచించారు. విషయం తెలుసుకున్న కళాశాల విద్యార్థులు సుమారు రూ.54,600లను సేకరించి కళాశాల సిబ్బంది అందించారు. దానిని కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు చేతుల మీదుగా చిన్నారి కుటుంబానికి అందించారు. వారు మాట్లాడుతూ ఈ విధమైన అవసరాలకు కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు చేయూత పేరుతో సాయం అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, షైన్ విభాగ డైరెక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 31 March 2022
https://epaper.prabhanews.com/c/67157883




# కళాశాల ఉద్యోగికి కేబీఎన్ చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న పాలకవర్గ సభ్యులు

వన్‌టౌన్, సెప్టెంబర్ 16 (ప్రభన్యూస్) : కాకరపర్తి భావనారాయణ కళాశాలలో పని చేస్తున్న అటెండర్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం సిబ్బంది అందించిన రూ.40,110లను ఆ కళాశాల యజమాన్యం చేతుల మీదుగా బుధవారం అందించారు. కళాశాల క్రీడా విభాగంలో సిహెచ్ శివరామరెడ్డి అటెండర్‌గా పని చేస్తున్నారు. ఆయనకు ఇటీవల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో క్యాన్సర్‌గా గుర్తించారు. అత్యవసర వైద్యానికి అవసరమైన రూ.రూ.40,110లను కళాశాల సిబ్బంది అందించారు. దానిని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు తొవ్వుండ్రు శేషయ్య, తూనుకుంట్ల శ్రీనివాసు శివరామరెడ్డికి అందించారు. వారు మాట్లాడుతూ ఈ విధమైన అవసరాలకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు చేయూత పేరుతో సాయం అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూహైస్కూల్స్ కమిటీ కోశాధికారి గోళ్ల బాబావిజయకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, టీ.విజయబాబు, క్రీడావిభాగాధిపతి డీ.హేమచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Fri, 17 September 2021
https://epaper.prabhanews.com/c/63171233

# ఆరేళ్ళ చిన్నారికి కేబీఎన్ కళాశాల యాజమాన్యం ఆర్థిక సాయం

**విజయవాడ పశ్చిమ, మార్చి 30 : -(వార్తా ప్రభ ప్రతినిధి)**కాకరపర్తి భావనారాయణ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థిని కుటుంబానికి ఆరు సంవత్సరాలు చిన్నారి ఆపరేషన్ నిమిత్తం అందించిన రూ. 54,600లను ఆ కళాశాల యజమాన్యం చేతుల మీదుగా బుధవారం అందించారు. కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థిని కుటుండానికి చెందిన ఆరు సంవత్సరాల చిన్నారి అయూషిబిసోల్ గుండెలో రంధ్రంతో బాధపడుతుంది. దాంతో ఇటీవల ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేర్చగా బెంగుళూరులో ఆపరేషన్‌చేయాలని సూచించారు. విషయం తెలుసుకున్న కళాశాల విద్యార్థులు సుమారు రూ. 54,600లను సేకరించి కళాశాల సిబ్బంది అందించారు. దానిని కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు, ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు చేతుల మీదుగా చిన్నారి కుటుంబానికి అందించారు. వారు మాట్లాడుతూ ఈ విధమైన అవసరాలకు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సిబ్బంది, విద్యార్థులు చేయూత పేరుతో సాయం అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, షైన్ విభాగ డైరెక్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.